
manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 175 | శనివారం | 07.12.2024



## పల్లా రాజేశ్వరన్న

# అజాత శత్రువు

- సౌమ్యుడు, నిఖార్సైన బీఆర్ఎస్ నేత
- ఆయనతో కలిసి పనిచేద్దాం..
- జనగామ అభివృద్ధికి నా సహకారం ఉంటుంది
- మంత్రి కొండా సురేఖ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :**

'జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్న అజాత శత్రువు.. నిఖార్సైన బీఆర్ఎస్ నేత.. నెమ్మదస్తుడు.. ఆయనతో ఎల్లప్పుడు కలిసి పనిచేస్తాం..' అంటూ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో ఆర్డీవో ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇదే కార్యక్రమానికి ప్రతిపక్ష పార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ గతంలో కొన్ని కార్యక్రమాల సమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో కొంత ఇబ్బంది ఉండేదని గుర్తు చేశారు. తాను ఇక్కడి పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల విషయంలో సహకారం అందించాలని కోరినట్టు చెప్పారు. ఇక ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏకైక బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అని, ఆయన కరుడుగట్టిన బీఆర్ఎస్ వాది అని, సౌమ్యుడు.. కొట్లాడే వ్యక్తి కాదని, అందుకే తాము కూడా ఆయనతో కలిసి పని చేసి జనగామ అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి విషయాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా సాగేలా చూడాలని కలెక్టర్ రిజ్వాన్ బాషాకు సూచించినట్టు చెప్పుకొచ్చారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాల ద్వారా వస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, కౌన్సిలర్ స్వరూప, జనగామ ఆర్డీవో గోపీరాం పాల్గొన్నారు.





## అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం..

3

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

4

- జనగామ డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి



## ప్రజాకంటక పాలనకు ఇక చరమగీతం

4

- బీజేపీ ఇన్‌చార్జి రామ్మోహన్ రెడ్డి

General News



## టీఎన్జీవోస్ భవన నిర్మాణానికి భూమి పూజ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామలో నూతనంగా నిర్మించనున్న టీఎన్జీవోస్ భవన నిర్మాణానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, టీఎన్జీవోస్ చైర్మన్ ఖాజా షరీఫ్, యూనియన్ నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## సీఎం కప్ ను విజయవంతం చేయాలి



**ఎలుగుర్తి, మన చౌరాస్తా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న సీఎం కప్ ను విజయవంతం చేయాలని ఎలుకతుర్తి ఎంపీడీవో, సీఎం కప్ మండల ఇంచార్జ్ ఎన్. విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలను మూడు దశలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. మొదటి దశలో గ్రామస్థాయిలో ఆరు గేమ్ లు అనగా వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, అథ్లెటిక్స్, ఫుట్ బాల్, యోగా క్రీడాంశంలో పోటీలు కం సెలక్షన్స్ ఈనెల 7, 8 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మండల స్థాయి పోటీలు 10, 11వ తేదీలలో నిర్వహిస్తామని చెప్పారు. ఆ తర్వాత ఈనెల 16 నుంచి 21 తేదీ వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 36 క్రీడాంశంలో జిల్లాస్థాయిలో పోటీలు కం సెలక్షన్ నిర్వహించి రాష్ట్రస్థాయి జట్లను ఎంపిక చేస్తామని వివరించారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల వివరాలు సీఎం కప్ వెబ్ సైట్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. క్రీడాకారుల ఈ పోటీలను విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ, మండల స్థాయి కమిటీలు వేశామని చెప్పారు. నేటి నుంచి జరిగే గ్రామ స్థాయి పోటీల్లో ప్రతి ఒక్కరు పాల్గొని తమ ప్రతిభ చాటాలని చెప్పారు. ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారులను మండల స్థాయికి ఎంపిక చేస్తామని వివరించారు. ఈనెల 10, 11 తేదీల్లో ఎల్కతుర్తి లోని కార్మెల్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం ఎలకర్తి ఎంఈఓ సిహెచ్. సత్యనారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఔత్సాయిక క్రీడాకాలను వెలుగులో తీసుకోవచ్చేందుకు శని, ఆదివారంలో గ్రామ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో విలేజ్ పంచాయతీ సెక్రెటరీ, పాఠశాల హెచ్ఎం సంయుక్త ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోటీలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం నేటి నుంచి ఎలకతుర్తిలోని కార్మెల్ పాఠశాలలో జరిగే గ్రామస్థాయి పోటీల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ అబ్జర్వర్ పెరుమాండ్ల వెంకట్, పంచాయతీ సెక్రెటరీ శ్రీను, పీఈటీ లు రాముడు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## అన్నదాతలకు అవగాహన సదస్సు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** మండల కేంద్రంలోని రైతు వేదిక లో 180 మంది రైతుతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఏపీ అండ్ తెలంగాణ సేల్స్ ఆఫీసర్ కర్ముల మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా టారో టెక్సమో పంప్స్ కొత్త టెక్నాలజీ తో ఉత్పత్తులు తెస్తోందన్నారు. రెండు సంవత్సరాల చింతలేని వారెంటితో 15 సంవత్సరాల పాటు అందుబాటులో ఉండే విడిభాగాలు, మోటార్స్ కు ఏమైనా ఇబ్బంది కలిగిన చో 48 గంటలలో సర్వీస్ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఈ కంపెనీ డీలర్ (సోమేశ్వర ట్రెడర్స్) బక్కెర రవి, జిల్లా సెల్స్ ఆఫీసర్ మల్లికార్జున స్వామి, కంపెనీ సర్వీస్ ఇంజనీరింగ్ ఆఫీసర్స్ రాజేష్, కృష్ణ మోహన్, కంపెన్ ట్రైనింగ్ ఆఫీసర్స్, రవి రామంజారెడ్డి, వివిధ గ్రామాల మెకానిక్స్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్న టీం జనగామ పట్టణ అధ్యక్షుడిగా నరేశ్

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యాధికారం వైపు అడుగులు వేసే విధంగా తీన్మార్ మల్లన్న టీం పని చేస్తుందని తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కన్వీనర్ మంద దిలీప్ అన్నారు. శుక్రవారం జనగామ పట్టణ కేంద్రంలోని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ పట్టణానికి చెందిన జిట్టబోయిన నరేశ్‌ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన పదవి సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. తనకు అవకాశం ఇచ్చిన తీన్మార్ మల్లన్న, రాష్ట్ర అధ్యక్షుడు మాదం రజని కుమార్, రాష్ట్ర కోఆర్డినేటర్ భావన, జిల్లా కన్వీనర్ మంద దిలీప్, జిల్లా కో కన్వీనర్ బ్రహ్మచారి, జిల్లా కమిటీ సభ్యులు సతీష్, సజీత్, ఎన్.యతెందర్ స్వామి, జె.నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## బీసీ బంధు కొనసాగించాలి

**బోథ్, మన చౌరాస్తా :** బీసీ బంధు పథకం కొనసాగించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తుదారులు వినతి పత్రం సమర్పించారు. ఒక్కో లబ్ధిదారునికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ధ్యాగల నారాయణ, ఆత్మ మాజీ చైర్మన్ మల్లెపూల సుభాష్, నాయకులు భీమ బుచ్చన్న, ఓరుగంటి స్వామి, న్యాయవాది మల్లెపూల స్వామి పాల్గొన్నారు.

Local News

## బీఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం.



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దామని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసిన నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్, దళిత సంఘాల నాయకులు ఉన్నారు.



# అంబేద్కర్‌కు ఘన నివాళి

**జనగామ, మన చౌరాస్తా :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జనగామ ఆర్టీసీ బస్టాండ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఈ దేశంలో ప్రతి వ్యక్తికి సమాన విద్య, ఉపాధి, రక్షణ, సమ న్యాయ పొందుతున్నామంటే అది అంబేద్కర్ చలవే అన్నారు. అంబేద్కర్ పోరాటమంతా బహుజనుల రాజ్యాధికారం దిశగా సాగిందని, దేశంలో తన సౌజన్యం ద్వారా రక్తపాతాన్ని నివారించి నిర్మాణాత్మక సామాజిక విప్లవాన్ని నడిపించారన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ రాజమౌళి, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షులు బడికే ఇందిరా, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, కౌన్సిలర్లు రాంచందర్, జక్కుల అనిత, శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ బొట్ల నర్సింగరావు, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, జనగామ పట్టణ వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్

**బోథ్, మన చౌరాస్తా :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని మాల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఎలుక రాజు అన్నారు. శుక్రవారం బోథ్ మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత దళిత బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జెడ్పిటిసి సంధ్యారాణితో కలిసి పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోశాధికారి లక్ష్మణ్, జైంట్ సెక్రటరీ మునేశ్వర్ సోమన్న, సురేందర్, ఉషన్న, అమృత రావు పాటిల్, రమేష్, రవి, కరుణాకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సొనాలలో అంబేద్కర్ వర్ధంతి

**బోథ్, మన చౌరాస్తా :** సోనాల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా యువజన సంఘం సభ్యులు నివాళులు అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు భగత్ ప్రవీణ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి సకల జనులందరికీ సామాన హక్కులు కల్పించిన మహానుభావుడని అన్నారు. అయన కృషి వల్లనే మనం నేడు స్వేచ్ఛ, సమానత్వంతో జీవిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మొర్గు ప్రభాకర్, భూర్ధుల స్వామి, మద్దెల మహేష్, దేవిదాస్, కిరణ్, రాహుల్, శివ, రేవంత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి సేవాలాల్ ట్రస్ట్ సాయం

**పాలకుర్తి , మన చౌరాస్తా :** సంత్ సేవాలాల్ మహారాజ్ నడిపించిన నడకలో నడవాలనే గొప్ప మనసును చాటుకుంటున్నారు సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు. శుక్రవారం పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణ పురం గ్రామంలో చనిపోయిన వెంకటేష్ కుటుంబానికి వారు ఆసరాగా నిలిచారు. అధ్యక్షుడు బానోత్ మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు లకావత్ వెంకట్ నాయక్, లకావత్ నాగరాజు నాయక్ చొరవతో మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందించారు. కార్యక్రమంలో గుండెవెని శ్రీకాంత్, మద్దికుంట్ల స్వామి, అన్నందాసు హరీష్ పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రవీందర్‌ను గెలిపించాలి

**జనగామ, మన చౌరాస్తా :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యయ ఎమ్మెల్సీగా మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జాక్టో చైర్మన్ జి.సదానందం గౌడ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జనగామ విజయ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉపాధ్యాయ, అధ్యాపక, ఆచార్య సంఘాల సంయుక్త సమావేశంలో అభ్యర్థితో పాటు ఆయన పాల్గొని ప్రసంగించారు. టీచర్ల సమస్య పట్ల అపార అనుభవం కలిగిన పూల రవీందర్ ను మంచి మెజారిటీతో గెలిపించాలన్నారు. ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ వెంటనే క్లియర్ చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ మాట్లాడుతూ సీపీస్ రద్దు కోసం ఎంతటి పోరాడానికైనా సిద్ధమని, కేజీవీవీ, ఎస్ఎస్ఏ, ఆశ్రమ పాఠశాలలో పనిచేయుచున్న సీఆర్టి లకు కనీస వేతనం స్కేలు వర్తింపచేయాలని, 010 పద్ధతి ద్వారా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వేతనాలు అందించాలని, కార్పోరేట్ వైద్య సేవలతో కూడిన హెల్త్ కార్డ్స్ ఉద్యోగులకు అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చాప్టర్ జనరల్ సెక్రెటరీ కె .కృష్ణుడు, డాక్టర్ మెంబర్స్ ఎండి అబ్దుల్లా, హేమ చంద్రుడు, దానయ్య, రాధాకృష్ణ, సచ్చిదానంద రెడ్డి, నగేష్ యాదవ్, బీసీటీఏ జనగాం జిల్లా ప్రెసిడెంట్ ఎలికట్ట యాదగిరి, జనరల్ సెక్రెటరీ మామిండ్ల అంజయ్య, ఉపాధ్యక్షుడు మండల సుభాష్, స్టేట్ సెక్రెటరీ నీలం వేణు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలో ఒకటో వార్డు అంబేద్కర్ నగర్‌లో సీపీఎం వార్డు శాఖ సమావేశం నిర్వహించింది. ముసిపట్ల జయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని ఒకటో వార్డు అంబేద్కర్ నగర్ మొత్తం సమస్యల వలయంలో ఉందన్నారు. మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ వార్డుపై మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ దృష్టి సారించాలని కోరారు.




# ప్రజా కంఠక పాలనకు చరమగీతం పాడాలి

**పాలకుర్తి , మన చౌరాస్తా :** కాంగ్రెస్ ఏడాది పాలనా వైఫల్యాలపై బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తలు పాలకుర్తి రాజీవ్ చౌరస్తా నుంచి జనగామ రోడ్డు, గుడివాడ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షత వహించగా రాష్ట్ర క్రమ శిక్షణా కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, నియోజకవర్గ ఇన్‌చార్జి రామ్మోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కి ఏడాది కావస్తున్నా.. ఈనాటికీ హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకొని అభాసుపాలు అవుతోందని ఎద్దేవా చేశారు. పింఛన్లు, నిరుద్యోగ భృతి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు రూ.2500, రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు వంటి అనేక ఉచిత హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ప్రజా పాలనా కాదు ఇది ముమ్మాటికీ ప్రజా కంఠక పాలనా అని అన్నారు. 6 గ్యారెంటీలు.. 66 మోసాలు పేరుతో బీజేపీ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఛార్జ్‌షీట్, నిరసన ర్యాలీలు, బహిరంగ సభ లు నిర్వహిస్తుందన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, రంగు రాములు, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా కార్యదర్శులు రచ్చ కుమార్, మోడపల్లి సోమన్న, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, నిరంజన్ రెడ్డి, స్రృజన్, నవీన్ రెడ్డి, మండల అధ్యక్షులు దుంపల సంపత్, పల్లె కుమార్, పులిగిల్ల ఉపేందర్, నూనె అనిల్, సుధాకర్, కాసాని సత్తయ్య, మారం రవి పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ, మన చౌరాస్తా : ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, వార్డులలో క్షేత్ర స్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై శుక్రవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీ సెక్రటరీ లకు అవగాహన కల్పించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్ర స్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్‌లో వివరాలను ఏ విధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీపీటీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులకు సంబందించిన వివరాలను సర్వే సందర్భంగా పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలని పక్కాగా సేకరించాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు అందించాలన్న ప్రభుత్వ ధ్యేయనికి అనుగుణంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ మాధురి షా, డీపీవో స్వరూప పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే లక్ష్యం

- **డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

**చేర్యాల, మన చౌరాస్తా :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే, జనగామ డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. చేర్యాలలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. గత వైఎస్సార్ హయాంలోనే రుణమాఫీ జరిగిందని, మళ్లీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందన్నారు. కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం చేయాలని కొమ్మూరి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాస్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, మండల, పట్టణ నాయకులు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# బచ్చన్నపేటలో ప్రజాపాలన విజయోత్సవాలు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా జరుపుకుంటున్న ప్రజా పాలన దినోత్సవాల్లో భాగంగా శుక్రవారం బచ్చన్నపేట ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రధాన చౌరాస్తా వరకు ర్యాలీగా వెళ్లి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






# తెలంగాణ తల్లి విగ్రహం రెడీ

తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను తాజాగా ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది. డిసెంబర్ 9న సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. పోరాట స్ఫూర్తిని ప్రతిధ్వనించేలా పిడికెల్లో బిగిసిన చేతులతో, నుదుటిన ఎర్రటి కుంకుమ బొట్టుతో చెవికి బంగారు కమ్మలతో, ఆకుపచ్చ రంగు చీరలో, ఎడమ చేతిలో కంకి, మొక్కజొన్న కంకి, చేతికి ఎర్రటి ఆకుపచ్చ గాజులు, కాలికి మెట్టెలు గజ్జలు, ముక్కుకి ముక్కు పడక, మెడలో మూడు రకాల ఆభరణాలు ధరించి ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ నమూనాని ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విగ్రహం సాధారణ మహిళను పోలినట్లుగా ఉంది. సచివాలయంలోని ప్రాంగణంలో 20 అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. సగటు తెలంగాణ ఆడపడుచుకు ప్రతిబింబంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీర్చిదిద్దారు. తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీర్చిదిద్దామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించుకుంది. ఈ నెల 9న లక్ష మంది మహిళలతో కలిసి విగ్రహావిష్కరణ చేయనున్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసిఆర్‌తో పాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్కు సైతం ప్రభుత్వం ఆహ్వానం పంపనుంది. వీరితోపాటు తెలంగాణ ఉద్యమకారులకు మేధావులకు విద్యావంతులకు వివిధ రంగాల్లో ప్రముఖులందరికీ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ఆహ్వానాలు అందనున్నాయి.

# Varsha Digitals

మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు.. నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును.. వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**

**9676 400 812**

